
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 14, మే 2024 16 పేజీలు

అత్యధికంగా పాలేరులో 83.30శాతం పోలింగ్

అత్యల్పంగా ఖమ్మంలో 62.50శాతం

జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖ నేతలు, అధికారులు

ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో రెండు గ్రామాల్లో పోలింగ్‌ను బహిష్కరించిన ఓటర్లు

అశ్వారావుపేటలో గుండెపోటుతో పోలింగ్ అధికారి హఠాన్మరణం

# పోలింగ్ ప్రశాంతం







## ఖమ్మం ఎంపీ స్థానానికి 75.19శాతం పోలింగ్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఖమ్మం పార్లమెంటు స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల్లో మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 75.19శాతం పోలింగ్ నమోదైంది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని మధిర, ఖమ్మం,సత్తుపల్లి, వైరా, పాలేరు, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో జరిగిన పోలింగ్‌లో స్వల్ప ఘట నలు మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ముఖ్యంగా ఖమ్మం ఎంపీ స్థానానికి జరిగిన పోలింగ్ నియోజకవర్గంలో మొత్తం 75.19శాతం పోలింగ్ నమోదు కాగా, అందులో అత్యధికంగా పాలేరు నియోజకవర్గంలో 83.30శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ఖమ్మం నియోజకవర్గంలో 62.50శాతం పోలింగ్ నమోదైంది. ఇదిలా ఉండగా తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో రెండు గ్రామాల్లో పోలింగ్‌ను బహిష్కరించిన ఓటర్లను ఎన్నికల అధికారులు తక్షణమే ఆయా గ్రామాలను సందర్శించి ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రామ మాదారం గ్రామంలో ఎన్ఎస్‌పి కాలువపై వంతెన నిర్మించాలని నిరసనకు దిగారు. కొత్తగూడెం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలోనూ గ్రామస్థులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్‌ను బహిష్కరించారు. ఈ రెండు గ్రామాల్లో అధికారులు వెంటనే స్పందించి గ్రామస్థులతో మాట్లాడి పోలింగ్ ప్రక్రియను ఆరంభించారు. పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు గాను అశ్వారావుపేటలో ఏపీఓగా విధులకు హాజరైన శ్రీ కృష్ణ అనే ఉద్యోగి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

2 లో..






# పేటలో ఎన్నికల వేళ... విషాదం

అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త

ఖమ్మం పార్లమెంట్ స్థానానికి గాను అశ్వారావుపేటలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ విషాదం నెలకొంది. పేరాయిగూడెం పంచాయతీలోని నెహ్రూనగర్ 165వ పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న చిన్ని కృష్ణ అనే ఉద్యోగి గుండె పోటుతో మరణించారు. ఈయన కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణ మృతితో పలువురు ఉద్యోగులు తీవ్ర సంతాపం





2వ పేజీలో..




# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

**- నియోజక వర్గాల వారీగా పోలింగ్ శాతం వివరాలు -**

ఖమ్మం పార్లమెంటు స్థానానికి గాను సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 75.19శాతం పోలింగ్ నమోదు కాగా అందులో వివిధ నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నియోజకవర్గంలో 62.50శాతం పోలింగ్, పాలేరు 83.30శాతం పోలింగ్, మధిర 81.30శాతం పోలింగ్, వైరా 80.56శాతం పోలింగ్, సత్తుపల్లి 80శాతం పోలింగ్, కొత్తగూడెం 66.17శాతం పోలింగ్, అశ్వారావుపేట నియోజకవర్గానికి 80.36శాతం పోలింగ్ నమోదైంది. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంట్ స్థానానికి గాను 2019 లోక్ సభ ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతం పరిశీలిస్తే ఖమ్మం 65శాతం, పాలేరు 82శాతం పోలింగ్, మధిర 80శాతం, వైరా 78శాతం, సత్తుపల్లి 77శాతం, కొత్తగూడెం 66శాతం, అశ్వారావుపేట 77శాతం, ఇల్లందు 68శాతం ఓట్లు పోలయ్యాయి.

**జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు**

సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ అభ్యర్థులు ముగ్గరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తాజా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మంలోని ఎన్ఎస్టి రోడ్‌లోని కవిత పీజీ కాలేజీలో ఉదయం 9గంటలకు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తన స్వగ్రామం భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలంలో తన ఓటు హక్కును వినియోగించుకన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి తన ఓటు హక్కును మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సమేతంగా ఖమ్మంలోని ఎన్ఎస్టీ రోడ్‌లోని డా.బీఆర్ అంబేద్కర్ కాలేజీలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



**- ఓటేసిన ముగ్గురు మంత్రులు -**

జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన కుటుంబ సభ్యులు మధిరలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం గొల్లగూడెం మండలపరిషత్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో తన కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకోగా, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ వారి స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల శాసన సభ్యులు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి వారి నియోజకవర్గ కేంద్రాల్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, బానోత్ మదన్‌లాల్, తదితరులు వారి వారి నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**- ఓటు వేసిన ఇరు జిల్లాల కలెక్టర్లు -**

18వ పార్లమెంటు ఎన్నికల్లో సోమవారం ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు వి.పి.గౌతమ్,ప్రియాంకఅల వారి ఓటు హక్కును వారి జిల్లా కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇరు జిల్లాల ఎస్పీలు ఉమ్మడి జిల్లాలో సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీలు చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

**- పోలింగ్‌ను తిరస్కరించిన రెండు గ్రామాలు -**

సోమవారం జరిగిన పోలింగ్‌ను ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో ఒక్కో గ్రామంలో పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్టు ఆయా గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాయమాదారం గ్రామంలో గ్రామస్థులంతా ఏకతాటిపైకికొచ్చి తమ గ్రామానికి రావడానికి ఎన్ఎస్‌పి కాలువపై వంతెన నిర్మించాలని ఎన్నిసార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా కనీసం స్పందన లేదని,అలాంటి వారికి మా ఓటు వేసేది లేదనీ,పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు నిరసనకు దిగారు.దీంతో అధికారులు రంగంలోకి దిగి గ్రామస్తుల సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో ఎట్టకేలకు రాయమాదారం గ్రామస్థులు శాంతించారు. సరిగ్గా ఇలాగే భద్రాద్రి జిల్లా కొత్తగూడెం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలోనూ గ్రామస్థులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్‌ను బహిష్కరించారు. ఇక్కడ కూడా ప్రిసైడింగ్ అధికారులు గ్రామానికి చేరుకుని గ్రామస్థులకు నచ్చజెప్పి పోలింగ్‌ను ఆలస్యంగా ప్రారంభించారు.

**- దివ్యాంగులకు, వయోవృద్దులకు ప్రత్యేక రవాణా సౌకర్యం -**

దివ్యాంగులకు,వయోవృద్దులకు ఈ సారి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల వారీగా ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గానికి 764 మంది దివ్యాంగులు ఉండగా, 898మంది వయోవృద్దులున్నారు. వీరికి గాను 140 ఆటోలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మధిర నియోజకవర్గంలో 2577 మంది దివ్యాంగులుండగా, 1933 మంది వయోవృద్దులున్నారు. వీరికి గాను 157 ఆటోలు ఏర్పాటు చేశారు. పాలేరు నియోజకవర్గంలో 2049 మంది దివ్యాంగులు, 1732 వయోవృద్దులుండగా వారికి 190 ఆటోలు ఏర్పాటు చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 1757 దివ్యాంగులుండగా, 1187 వయో వృద్దులుండగా వారికి గాను 154 ఆటోలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వైరా నియోజక వర్గంలో 2758 మంది దివ్యాంగులకు, 1856 వయోవృద్దులకుగాను 191 ఆటోలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

# జిల్లా వ్యాప్తంగా 67.93 శాతం పోలింగ్ నమోదు

**- గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు**
**- పోలింగ్ కేంద్ర్రాలను సందర్శించి తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీలు**
**- ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యేలు**
**- సహకరించిన అధికారులు, అనధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్**
**- హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**
**- స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలిన ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులు**

**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుండటంతో అదికారులు ముందస్తుగా గ్రామాల్లో చాటింపు వేయించారు. మైక్‌ల ద్వారా ప్రచారం చేయించడంతో ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో మద్యాహ్నం 12 గంటల వరకు 50 శాతం వరకు పోలింగ్ ప్రక్రియ పూర్తి అయింది. జిల్లా వ్యాప్తంగా 67.93 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారికంగా ధృవీకరించారు. గంటగంటకు పోలింగ్ సరళిని ఆమె పరిశీలించారు. ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళి తీరును పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో వంద మీటర్లలోపు జనం గుమికూడకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఓటింగ్ ప్రక్రియకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు. ఎవరైనా సరే అల్లర్లు సృష్టించే వారిని, పాత రౌడీ షీటర్లను ముందుగానే పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూశారు. జిల్లాలోని ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, జలగం వెంకటరావు, అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె



ఆదినారాయణలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని జిల్లాలోని ఇల్లెందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలంనియోజకవర్గంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**- జిల్లా వ్యాప్తంగా 67.93 శాతం పోలింగ్ నమోదు**

జిల్లాలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 67.93శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ ధృవీకరించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పినపాకలో 65.91 శాతం , భద్రాచలంలో 64.72 శాతం, ఇల్లెందులో 69.11 శాతం ఓట్లు పోలయ్యాయి. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెంలో 62.31 శాతం, అశ్వారావుపేటలో 76.67 శాతం నమోదైనట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం 2500 మంది పోలీసులు విధులు నిర్వహించినట్లు చెప్పారు. పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత గట్టి బందోబస్తు నడుమ ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు.

**- హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కలెక్టర్ ప్రియాంక ఆల హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీ నాటి నుంచి మే 13వ తేదీ పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆమె అభినందనలు తెలిపారు. తీవ్రవాద ప్రరభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేటలో ఎన్నికల వేళ విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. అదే విధంగా మండలంలోని వేదాంతపురం గ్రామంలో కాశి నాగేశ్వరరావు(54) అనే ఓటర్ ఓటు వేసేందుకు వాగొడ్డుగూడెం పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

**-ఒకరు మృతి**

చర్ల ప్రభాతవార్త:



సుక్మా జిల్లా కిస్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్టెం తొంగ్ అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందినట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై ఛత్తీస్‌ఘడ్ పోలీస్ శాఖ గాని తెలంగాణ పోలీసుల నుండి ఎటువంటి సమాచారం లేదు.

# ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మే 13 - ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రీ ఇంక్లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఉదయం 7 గంటల నంచి ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, సాయంత్రం 4 గంటల్లోపు ప్రజలంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

# పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ







__*కొత్తగూడెం క్రైం, మే 13 - ప్రభాతవార్త:*__ తమకు సరైన న్యాయం జరగడం లేదని, ఎవరూ తమ సమస్యలు పరిష్కరించడం లేదని, ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి తర్వాత మర్చిపోతున్నారని, అందుకే తామంతా మూకుమ్మడిగా ఎన్నికలను బహిష్కరిస్తున్నామని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పంచాయతీ గొల్లగూడెం గ్రామానికి చెందిన ప్రజలు తీర్మానించుకున్నారు. ఈ విషయం మీడియం ద్వారా తెలుసుకున్న ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్‌లు అక్కడికి చేరుకున్నారు. వెంటనే కలెక్టర్ దృష్టికి వివరించారు. వారి సమస్యలను తీసుకెళ్లి గ్రామస్తులతో మాట్లాడించారు. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇప్పించడంతో ఓటర్లందరూ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ విషయమై గ్రామస్తుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికై కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# తల్లాడ మండలంలో 81 శాతం పోలింగ్ నమోదు

**చెదురు ముదురు సంఘటనలు మినహా ఎన్నికల ప్రశాంతం...**

**పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆర్‌ఆర్‌ఆర్, నామా, తాండ్ర**

__*తల్లాడ, మే 13, ప్రభాతవార్త*__

మండలంలో పార్లమెంట్ పోలింగ్ 81 శాతం నమోదు కాగా, చెదురు ముదురు సంఘ ట నలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటింగ్ సరళిని కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, బిజేపి అభ్యర్థి తాండ్ర వినోదరావు పరిశీలించి ఎంత శాతం నమోదైందని అధికారులను అడిగారు. తల్లాడలో ఓటింగ్ సరళి మధ్యాహ్నం వరకు నామమాత్రంగానే కొనసాగగా, మండల వ్యాప్తంగా మాత్రం ఉదయం గం. 6.30కే ఓటు వేయడం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. వాతావరణం చల్లబడటంతో వృద్దులు సైతం పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వికలాంగులు కూడాతమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎంపిడిఓ యం. చంద్రమౌళి పర్యవేక్షణలో కొండపల్లి శ్రీదేవి, ఎండి. తాజుద్దీన్, ఎం. అశోక్, సింధు, శ్రీనివాసరెడ్డిలు క్లస్టర్ అధికారులుగా విధులు నిర్వర్తించారు.ఎస్సై బి. కొండలరావు గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా సిబ్బందితో పలు కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలకు దూరంగా ప్రజలను తరలించారు.











## నేరాలు-దారుణాలు

### మద్దులపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న యు సి సి ఆర్ ఐ (ఎం ఎల్) అభ్యర్థి పడిగ ఎర్రయ్య



__*కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:*__ కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం ( మార్క్సిస్టు లెనినిస్టు) యు.సి.సి.ఆర్.ఐ (ఎం- ఎల్) పార్టీ అభ్యర్థి పడిగ యర్రయ్య సోమవారం ఓటు హక్కును వినియోగించు కున్నారు.అదే విధంగా గ్రామీణ పేదల సంఘం కు చెందిన బుర్ర లింగస్వామి, యర్రయ్య మనవరాలు పి.అనేజ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ప్రశాంతంగా పోలింగ్

__*పినపాక, మే 13, ప్రభాతవార్త*__

మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశ్శాయి. ఉదయం ఆరు గంటలకే మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నిక ప్రక్రియలో భాగంగా ముందస్తు ఏర్పాట్లు చేసిన అధికారులు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం మండల పరిధిలో 27,036 మంది ఓటర్లు ఉండగా 19,474 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం మండల వ్యాప్తంగా 72.03 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. స్త్రీలు ఎక్కువ శాతం ఓటింగ్‌లో పాల్గొన్నారు.

# ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యేలు...

**ఓటింగ్‌లో పాల్గొన్న తాజా, మాజీ ఎమ్మెల్యేలు**

__*కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:*__

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే పోలింగ్‌లో ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ సమయం ఉండటంతో ఉదయమే ఎమ్మెల్యేలు అందరూ ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటర్లతో పాటు వారు కూడా క్యూలైన్లలో నిలబడి ఓటు వేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





స్థానిక బాబూక్యాంప్‌లో ఉన్న మాస్టర్ ఈకే విద్యాలయం పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లిలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగామహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా మణుగూరు సమితి సింగారంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ నియోజకవర్గ కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి మండలం కోయగూడెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు ఓట్లు వేసిన తర్వాత మీడియాతో మాట్లాడారు. తామంతా బాధ్యతగా ఓటుహక్కును వినియోగిం చుకున్నామని, ప్రతీ ఒక్క ఓటరు బాద్యతగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.





**- ఓటుహక్కును వినియోగించుకున్న మాజీలు...**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం రామచంద్ర డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.










## పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గం పహాడ్ మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సరళిని పలు కేంద్రాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అకస్మికంగా సందర్శిం చారు. మండలంలోని మొరంపల్లి బంజర, రెడ్డిపాలెం మొదలగు కేంద్రాలను సందర్శించి పోలింగ్ సిబ్బందిని అక్కడ ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పలువురు ఓటర్లను సందేహాలను నివృత్తి చేశారు.

## పర్ణశాలలో పునర్వసు కళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరాముడి జన్మనక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం సందర్భంగా మాస కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యా హవాచనం, యోత్రధారణ, తదుపరి కంకణ, యజ్ఞోపవీతధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకాలు, జిలకర్రబెల్లం సమర్పణ, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, స్వామి వారికి, అమ్మవారికి ఆశీర్వచనం, తదుపరి మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా ఆలయ పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శేషం కిరణ్‌కుమారాచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులు, ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో పోలింగ్ ప్రశాంతం

**-68.65 శాతం పోలింగ్ నమోదు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం భద్రాచలం పట్టణంలోని 41 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో సాగింది. భద్రాచలం వ్యాప్తంగా మొత్తం 40,152 మంది ఓటర్లు ఉండగా .. వీరిలో 68.65 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోని పోలింగ్ సరళిని ఏఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తహసిల్దార్ శ్రీనివాసరావు, సీఐ వై.సంజీవరావు, ఎస్సైలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్.రావు, సెక్టార్ అధికారులు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి పరిస్థితులను సమీక్షించారు. వృద్ధులు,దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు చేరుకోగానే వీలు చైర్ల సహాయంతో కేంద్రం లోపలికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌ను అమలు చేశారు. 100 మీటర్ల పరిధి వరకు ఎవరు గుమి కూడకుండా చర్యలు తీసుకున్నారు. ఈవీఎంలు కూడా ఏ కేంద్రాలలో మొరాయించలేదు. ఓటర్ల ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండ వేడిమి తీవ్రమవుతుండడంతో ఉదయాన్నే కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. 119 -భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా ఉదయం 11 గంటల వరకు 30.10 శాతం పోలింగ్ నమోదు అవ్వగా, మధ్యాహ్నం 1 గంటల వరకు 49.54 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అదేవిధంగా 3 గంటలకు 60.58 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, సాయంత్రం 4 గంటల వరకు 64.72 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని, 5 గంటలకు 64.72 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని దీంతో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిందని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు.

# నేత్రపర్వంగా శ్రీరామపునర్వసు దీక్షా విరమణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీరామ దీక్షితులు సోమవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని దీక్ష విరమణ చేశారు. ఏప్రిల్ 17వ తేదీన జరిగిన శ్రీరామనవమి పర్వదినం, శ్రీరామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని అనేకమంది రామభక్తులు శ్రీరామ దీక్షాధారణ చేశారు. 27 రోజులు దీక్షను గావించి 28వ రోజు సోమవారం దీక్షను విరమించారు. స్థానికులు సోమవారం ఉదయాన్నే దేవస్థానంలోని బేడామండపంలో ఇరుముడిని కట్టుకోగా సుదూర ప్రాంతాలలో గల శ్రీరామదీక్షితులు వారి స్వస్థలాల్లోని దేవాలయాల్లో ఇరుముడిని కట్టుకుని సోమవారం ఉదయాన్నే దేవస్థానం సన్నిధికి చేరుకున్నారు. దీక్షితులందరూ అర్చకస్వాముల మంత్రోచ్ఛరణాల నడుమ వారి వద్ద ఉన్న శ్రీస్వామి వారి పాదుకలకు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడిని కట్టుకున్నారు. దేవస్థానంలో పనిచేసే వెంకటరత్నం శ్రీరామ దీక్షను ధరించగా .. దేవస్థానంలోని శ్రీస్వామి పాదుకలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శిరస్సుపై ధరించి శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ దీక్షితులతో ప్రదక్షణ గావించారు. అసలైతే శ్రీరామదీక్షితులందరూ కలిసి శ్రీస్వామి వారి దేవస్థానం గిరిప్రదక్షణ చేయాల్సి ఉండగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున గిరి ప్రదక్షణకు అధికారుల నుంచి అనుమ తులు రాకపోవడంతో దేవస్థా నం ప్రాంగణంలోని అంతరాలయంలోనే ప్రదక్షణ గావించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను వెండి రథంపై ఆశీనులను చేసి దీక్షను విరమింపజేసిన వారి చేతులమీదుగా వెండిరథంను మూడు సార్లు దేవస్థానం చుట్టూ ప్రదక్షణ గావించి భద్రాద్రి రామయ్య సేవల్లో తరించారు. ఈ పూజా కార్యక్రమాలను దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా పర్యవేక్షించారు.

# దుమ్ముగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**-75 శాతం పోలింగ్ నమోదు**

**-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. దుమ్ముగూడెం మండలంలో 75 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అదికారి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ విలేకర్లకు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. మండల పరిదిలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో 144వ పోలింగ్ బూత్‌లో ఉదయం అర్ధగంట సేపు ఈవీఎం మొరాయించడంతో ఓటింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం అధికారులు వేరొక ఈవీఎంను అమర్చి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం, గౌరవరం, మారాయిగూడెం, తదితర గ్రామాలలో ఉదయం నుంచే ఆదివాసీ ఓటర్లు బారులు తీరారు. దుమ్ముగూడెం పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సరిహద్దు గ్రామాల్లో గట్టి బందోబస్తు భద్రత నడుమ పోలింగ్ జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగింది. దుమ్ముగూడెం మండలంలోని మొత్తం 36,065 మంది ఓటర్లు అందులో 75 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

-ప్రశాంతంగా ఎన్నికల ప్రకియ ముగిసింది

-తహసిల్దార్ చంద్రశేఖర్



దుమ్ముగూడెం మండలంలోని పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి సహకరించిన పోలీసు సిబ్బందికి సెక్టోరియల్ అధికారులకు, సూపర్‌వైజర్‌లకు, వివిధ శాఖల అధికారులకు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండుడెండను లెక్కచేయకుండా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న దుమ్ముగూడెం మండల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని 75 శాతం పోలింగ్ నమోదు అయిందని ఈ సందర్భంగా తహసిల్దార్ విలేకర్లకు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. మండల వ్యాప్తంగా మొత్తం 49,813 మంది ఓటర్లుకు గాను మహిళలు, పురుషులతో కలిపి 30,809 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వాప్తంగా 61.85 శాతం నమోదు అయ్యింది. కాగా అత్యధిక పోలింగ్ శాతం 241 పోలింగ్ కేంద్రంలో 88.07 శాతం నమోదు కాగా .. అత్యాల్పంగా 200 పోలింగ్ కేంద్రం వద్ద 21.79 శాతం నమోదయింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసేందుకు సమయం ఉండడంతో నాలుగు గంటల తరువాత పలు పోలింగ్ కేంద్రాల్లో పదుల సంఖ్యలో ఓటర్లు వేచి ఉన్నారు. కొన్ని కేంద్రాల్లో నాలుగు గంటల సమయం ముగిసిన తరువాత ఓటర్లు ఓటు వేసేందుకు రావడంతో అధికారులు సమయం అయిపోయిందని చెప్పడంతో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుతిరిగారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పోలింగ్ సమయం అయినపోయిన తరువాత ఓటర్లు రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. ప్రొసిడీంగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పీవోపీవోతో పాటు ముగ్గురు ఓపీవోలు సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉండడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సుమన్, అదనపు ఎస్సై నాగభిక్షంల ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.





# మధిర నియోజకవర్గంలో 81.82శాతం పోలింగ్





**మధిరలో ఓటుహక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు**

*(మధిరరూరల్-ప్రభాతవార్త):* మధిర నియోజకవర్గంలో ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9గంటల వరకు మధిర నియోజకవర్గంలో 13.79శాతం, 11గంటలకు 34.87శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 55.38శాతం, సాయంత్రం 3గంటల వరకు 68.83శాతం, సాయంత్రం 5గంటల వరకు 78.97శాతం, పోలింగ్ ముగిసేసమయానికి 81.82శాతం నమోదైనట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. మధిరలోని సుందరయ్యనగర్‌లోని పోలింగ్ బూతులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని, కుమారుడు విక్రమాదిత్య తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మధిరలోని ఓ పోలింగ్ బూతులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం దంపతులు ఓటు వేశారు. మధిరలోని జడ్పీహైస్కూల్లోని 183వ పోలింగ్ బూతులో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, జయాకర్ దంపతులు ఓటు వేశారు. జిలుగుమాడులోని ఓ పోలింగ్ బూతులో ఓటింగ్ సరళిని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పరిశీలించారు. అలాగే సీపీఎస్, టీవీఎం స్కూళ్లలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతుల్లో ఓటింగ్ సరళిని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.













# సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిదే గెలుపు



*బోనకల్, మే 13, ప్రభాతవార్త* ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో రామసహాయం రఘురామరెడ్డిదే విజయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు. సోమవారం బోనకల్ మండల వ్యాప్తంగా జరిగిన ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో మెజార్టీ వస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజార్టీ కంటే ఈ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ రావడానికి ఆస్కారం ఉందన్నారు. ఓటింగ్ శాతం ఎంత పెరిగితే కాంగ్రెస్‌కు అంత మెజార్టీ వచ్చే అవకాశం ఉందన్నారు. చైతన్యవంతమైన బోనకల్ మండల ప్రజలు ప్రజాస్వామ్య కూటమికే జై కొట్టారన్నారు. పెద్ద గ్రామాలనైన ముష్టికుంట్ల, రావినూతల, బోనకల్, గోవిందాపురం (ఎల్), మోటమర్రి, పెద్దబీరవల్లి, కలకోట, బ్రాహ్మణపల్లి, జానకీపురం, నారాయణపురం గ్రామాల్లో సిపిఐ, సిపిఎంలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తిస్థాయిలో మెజార్టీ రానున్నట్లు ఆయన తెలిపారు. బోనకల్ మండలంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది నుంచి పదివేల ఓట్ల మెజార్టీ వస్తుందని అంచనా వేశారు. నామినేషన్ దగ్గర నుంచి ఈరోజు వరకు కూటమి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులతో పాటు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, మాజీ ఎంపిపి చిట్టిమోదు నాగేశ్వరరావు, ముష్టికుంట్ల మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, జక్కుల రామారావు, కాంగ్రెస్ నాయకులు గోపి, సిపిఎం మండల నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పరి శ్రీను, చిట్టిమోతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కామేపల్లి లో 75.169 శాతం పోలింగ్





*కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:* మండలంలో సోమవారం నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ బూతులలో 35,159 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవల్సి ఉండగా వారిలో 26,429 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో 75.169 శాతం పోలింగ్ నమోదు అయింది.పురుషుల కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. , రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ సారథ్యంలో 100

మంది పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల ఎదుట 144 సెక్షన్ అమలు చేశారు. పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్ పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కును సజావుగా వినియోగించుకోవడం కోరకు ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్లతో ఎన్నికల అధికారులు, సిబ్బంది బి.తారా దేవి, పి.అనిల్ కుమార్, హట్కర్ పార్వతి సహకారం అందించారు.అతి సమస్యాత్మకమైన పండితాపురం గ్రామంలో ప్రారంభం నుంచి ముగింపు వరకు పోలింగ్ ప్రక్రియ పోలీస్ పహారా నడుమ సాగింది.కాగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పర్యటించి తమ తమ పార్టీ శ్రేణులను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్ రెడ్డి, ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి పాత లింగాలలో, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యదవ్ బండిపాడులో, ఎంపీపీ బానోత్ సునీత బాసిత్ నగర్ లో, జడ్పిటిసి బానోతు వెంకట ప్రవీన్ కుమార్ నాయక్ గోవింద్రాల్లో, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ ఊట్కూర్ లో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి పొన్నేకల్లులో, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య తాళ్ల గూడెంలో, యుసిసి ఆర్ ఐ (ఎం ఎల్) అభ్యర్థి పడిగ ఎర్రయ్య మద్దులపల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియటంతో ఇటు పోలీసులు, అధికారులు, అటు రాజకీయ పక్షాల శ్రేణులు, ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఇంటర్, పదోతరగతి ర్యాంకర్లకు సన్మానం



*మధిరరూరల్, మే 13, ప్రభాతవార్త:* మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్, పదోతరగతి ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మామిళ్ల పల్లి వర్ష 466మార్కులు, పాగి శశాంక్ 466మార్కులు, జింకల శరణ్య 450మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్లుగా నిలిచారు. అలాగే పదోతరగతిలో పాగి అనూష 9.7జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనపర్చింది. ా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు జింకల కోటేశ్వరరావు, చుక్కా రాంబాబు, పల్లపోతు ప్రసాదరావు, గండూరి రాంబాబు, కల్యాణపు పూర్ణచంద్రరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, మైనీడి పూర్ణచంద్రరావు, ఆదూరి అబ్రహం, కస్తాల సతీష్, భూక్యా హనుమా, రాము, ఉప్పెర సాంబశివారెడ్డి, షేక్.సుకూర్, ఏలూరి దుర్గాప్రసాద్, చీదిరాల సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, నరేంద్ర, చెర్రీ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతి



*మధిరరూరల్, మే 13, ప్రభాతవార్త:* మధిరకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పంగా నర్సింహారావు అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని ఆల్ ఫెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మీరాఖాన్, మధిర డివిజన్ అధ్యక్షుడు టి.సాంబయ్య, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, డివిజన్ నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, ఎం.ఆశీర్వాదం, గౌసుద్దీన్, పి.సాంబశివరావు, ఎం.అరుణకుమారి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, నాయకులు ఆర్.లక్ష్మణ్‌రావు, సీహెచ్.వెంకట్రావులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు.



## చంద్రుగొండలో ప్రశాంతంగా పోలింగ్



*చంద్రుగొండ, మే 13 - ప్రభాతవార్త:*
మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వేసవి ఎండ వేడిమికి భయపడిన ఓటర్లు వేకువజామునే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వృద్దులు, దివ్యాంగులు, మహిళలు బారులు తీరారు. మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. మళ్లీసా యంత్రం వేళ పోలింగ్ సరళి పెరిగింది. చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల అసిస్టెంట్ అధికారి సంధ్యారాణి 27 పోలింగ్‌కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు పర్యవేక్షించారు.

### - మెజార్టీ మాదే : ఎమ్మెల్యే ఆదినారాయణ




మండలంలోని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పార్టీ శ్రేణులతో కలిసి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే మెజారిటీ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## ఓట్లు వేసిన కాంగ్రెస్ నాయకులు



*లక్ష్మీదేవిపల్లి, మే 13 - ప్రభాతవార్త:*
జిల్లా కాంగ్రెస్ నాయకులు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో తూము చౌదరి, పెద్దబాబు తమ ఓట్లు వేశారు.

## మండలంలో ప్రశాంతంగా పోలింగ్



*లక్ష్మీదేవిపల్లి, మే 13 - ప్రభాతవార్త:*
మండలంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కొత్తగూడెం న్యూ గొల్లగూడెం పోలింగ్ బూత్ నంబర్ 124, 125, 126లో ఓటర్లు, మహిళా ఓటర్లతో కిక్కిరిసింది.

## ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే జలగం

*లక్ష్మీదేవిపల్లి, మే 13 - ప్రభాతవార్త:*



మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

## గుండెపోటుతో ఉద్యోగి మృతి

*కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఏలూరు శ్రీకృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. ఎన్నికల విధుల్లో భాగంగా అశ్వారావుపేట పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహిస్తూ ఉదయం 10.30 గంటలతో గుండెపోటు రావడంతో పోలింగ్ కేంద్రంలో కుప్పకూలిపోయారు. దీంతో ఆయనను ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విధినిర్వహణలో ఉండి మృతి చెందడం దారుణం అని, స్నేహభావం, విధి నిర్వహణ పట్ల అంకితభావం కలిగిన ఉద్యోగి అకాల మరణం అందరికీ తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం, సానుభూతి తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



*కొత్తగూడెం అర్బన్, మే 13 - ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి కోనేరు సత్యనారాయణ, డాక్టర్






శంకర్‌నాయక్, జేవీఎస్ చౌదరిలు పోలింగ్ సరళిని పరిశీలించి ఓటర్లతో మాట్లాడారు. ఈసారి ఖచ్చితంగా హస్తం విజయం సాధిస్తుందని చెప్పారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు తన ఓటుహక్కును వినియోగించు కున్నారు. సోమవారం కొత్తగూడెంలోని పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకొని ప్రతీ ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి మేదరబస్తీలోని పోలింగ్ బూత్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ఓటువేసిన చైర్‌పర్సన్ దంపతులు



*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 13 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవార్డు రామవరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కాపుకృష్ణ దంపతులు తమ పిల్లలతో కలిసి ఓట్లు వేశారు. రామవరంలోని పోలింగ్ కేంద్రంలో వారు ఓట్లు వేసి విజయకేతనం చూపించారు. అందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని చెప్పారు.

## ఓటుతోనే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ

*కొత్తగూడెం టౌన్, మే 13 - ప్రభాతవార్త:*



అగ్రవర్ణ ఆధిపత్యం పెట్టుబడి దారి వ్యవస్థ మధ్య నలుగుతున్న ప్రజాస్వామ్యానికి ఓటు ద్వారానే పరిరక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి న్యాయవాది యెర్రా కామేష్ సూచన చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం సింగరేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో సోమవారం ఆయన కుటుంబ సమేతంగా విచ్చేసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రజలకు కనీస సమస్యలు వాటి పరిష్కారం దిశగా తీసుకునే చర్యల గురించి ఏ ఒక్క రాజకీయపార్టీ ప్రస్తావించకుండానే డబ్బు పంపకాలతో ఓటు రాజకీయాలు చేయాలనే చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కూనంనేని



*చుంచుపల్లి, మే 13 - ప్రభాతవార్త:*
చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ పంచాయతీ మాస్టర్ ఈకేవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... నియోజకవర్గంలో తాజా, మాజీ ప్రభుత్వాలైన బీఆర్ఎస్, బీజేపీల తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు డిపాజిట్ రావడం కూడా అనుమానమే అని అన్నారు. చివరి క్షణాల్లో ఈ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్న వాతావరణం కనిపించిందని అన్నారు. సీపీఐ, సీపీఎం, టీజేఎస్ మద్దతులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ రావడం ఖాయమని అన్నారు. ఆయన వెంట సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్‌రావు, సాయిబాబా, భూక్యా దస్రు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్




*చుంచుపల్లి, మే 13 - ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటర్లు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా అధికారులు ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. వృద్దులకు, నడవలేని వారికి ప్రత్యేక వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఓటర్లకు అనుకూలంగా చల్లని వాతావరణం ఉండటంతో అధిక శాతం ఓటర్లు 12 గంటల వరకు ఓటుహక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్‌ల వదనద బారులు తీరి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అధికారులు ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేసి ఆశా వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. సాయంత్రం నాలుగు గంటల్లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారిని అనుమతించారు. తర్వాత గేట్లు మూసేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం కలిపించారు. అనంతరం వివిధ పార్టీలకు సంబంధించిన వారి సమక్షంలో ఈవీఎంలను భద్రపర్చి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

## ఓటువేసిన సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, మే 13 - ప్రభాతవార్త:*



జిల్లాలోని కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఓటుహక్కును వినియోగించు కున్నారు. కుటుంబ సమేతంగా ఓటింగ్‌లో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పాల్వంచలో ప్రశాంతంగా పోలింగ్

## - ఓటింగ్‌లో పాల్గొన్న మాజీ మంత్రి వనమా







పాల్వంచ, మే 13 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణం, మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బారులు తీరారు. ఎండ వేడిమి దృష్ట్యా అందరూ ఉదయాన్నే రావడంతో పోలింగ్ కేంద్రాలన్ని ఓటర్లతో కిక్కిరిసి పోయాయి. ఉదయం 9 గంటల వరకు వాతావరణం చల్లగా ఉండటంతో చాలా మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా చూసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల నవభారత్‌లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాత పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో ఆయన సతీమణి పద్మావతితో కలిసి ఓట్లు వేశారు. పాల్వంచ మండల పరిధిలోని రెడ్డిగూడెం, ప్రభాత్‌నగర్, ఉల్వనూరు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్యలు పరిశీలించారు.

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్

## - 81.97 శాతం పోలింగ్ నమోదు - పురుషుల కన్నా మహిళలే అధికం





జూలూరుపాడు, మే 13 - ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 36 బూత్‌లు ఏర్పాటు చేశారు. తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 81.97 శాతం పోలింగ్ నమోదైంది. వీరిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 11,142 మంది పురుషులు, 11,575 మంది మహిళలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరి క్యూలో నిల్చున్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. పోలింగ్‌లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. గత ఎన్నికల్లో మండలంలోని 79 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ ఎన్నికల్లో మూడు శాతం ఓటింగ్ పెరిగింది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ బూతులను ఎన్నికల ఇంచార్జి ఏసీపీ సాంబరాజు, కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి రఘురామరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులు పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో తహసీల్దార్ స్వాతిబిందు, ఎస్సై జీవన్‌రాజు, ఆర్ఐ తిరుపతిరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబియస్ఇ పదోతరగతి ఫలితాల్లో

# టాప్ మార్కులతో శ్రీచైతన్య ప్రభంజనం



ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన సిబియస్ఇ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మమత రోడ్ నందు గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల టాప్ మార్కులతో ప్రభంజనం సృష్టించింది. యస్.మనోన్మయి 500 మార్కులకుగాను 491 మార్కులు సాధించగా జి.తన్మయి 483,యస్. నికిత 483,వి.కీర్తి 481 మార్కులు, వి.వర్షిత్ 480 మార్కులు, యస్.మధు సన్షిత 479 మార్కులు సాధించారు. సబ్జెక్టుల వారీగా 120 మంది విద్యార్థులు ఏ-1 గ్రేడ్‌లు సాధించగా, మార్కుల సరాసరి 100శాతంతో పాటు మొత్తం పరీక్ష వ్రాసిన విద్యార్థులలో 30మంది 450లకు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య సిబియస్ఇ ఇంటిగ్రేటెడ్ కరిక్యులంతో విద్యార్థులకు సి-బ్యాచ్, యస్-బ్యాచ్ ప్రోగ్రాములతో విద్యాబోధన కొనసాగిస్తూ, జాతీయ పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించేందుకు అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. తమ విద్యా సంస్థలలో విద్యనభ్యసించే విద్యార్థులకు కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాయిగీతిక, ఎ.జి.యం.చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, నాగ ప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, డీన్ లక్ష్మీ నరసింహా, ఇంచార్జులు రామారావు, నరేష్, సతీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

మహబూబాబాద్,మే13,ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్టుషాపులపై డిటిఎఫ్, ఎస్‌హెచ్‌వో టీంల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని కురవి మండలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 30వేల విలువైన మద్యాన్ని పట్టుకొని మద్యంను విక్రయిస్తున్న మండలకేంద్రానికి చెందిన షేక్ ఖాదర్‌బాబా, వేముల వీరన్నలపై కేసులు నమోదు చేశారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ప్రశాంతంగా ఎన్నికలు- సెక్టార్ అధికారిణి రాజేశ్వరి



రుద్రంపూర్, మే 13 - ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ పంచాయతీల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మొత్తం 12 పోలింగ్ కేంద్రాల్లో 10,250 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల సమయానికి 5641 ఓట్లు పోలయ్యాయి. మొత్తం సెక్టార్లలో 55 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఓటర్లను లోనికి అనుమతించలేదు. కొందరు ఓటర్లు నాలుగు గంటల తర్వాత రావడంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. సెక్టార్ అధికారిణి రాజేశ్వరి మాట్లాడుతూ... రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ సెక్టర్లలో 12 బూత్‌లకు గాను 55 శాతం ఓట్లు పోలైనట్లు చెప్పారు. సహకరించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు స్థానిక నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్లు వేసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



రుద్రంపూర్, మే 13 - ప్రభాతవార్త:

సింగరేని కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓట్లు వేశారు. రుద్రంపూర్ పోలింగ్ బూత్‌లో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఓటు వేశారు. ఏరియాలోని పలు పోలింగ్ కేంద్రాలను తన అనుచరులతో కలిసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

## అభివృద్ధే నామాను గెలిపిస్తుంది : శ్రీకాంత్



రుద్రంపూర్, మే 13 - ప్రభాతవార్త:

తాను చేసిన అభివృద్దే నామాను గెలిపిస్తుందని బీఆర్ఎస్ నేత బోనగిరి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా నామా గెలుపు కోసం పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను అభ్యర్థించారు. ప్రతీ ఒక్క కార్యకర్త, అభిమానులు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. పది రోజులుగా నామా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఖచ్చితంగా నామా గెలుపుస్తారని అన్నారు. నాయకులు రవీందర్, ఐలయ్య, తాతారావు, దొంతతరబోయిన శ్రీనివాస్‌లు ఉన్నారు.

## పోలింగ్‌ను బహిష్కరించిన గిరిజనలు

మరిపెడ,మే13,ప్రభాతవార్త

మండలంలోని చింతలగడ్డ గ్రామపంచాయతీలోని ఓటర్లు సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను బహిష్కరించారు. గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించకుండా సుమారు 3కిలోమీటర్ల దూరంలో రూప్‌సింగ్ తండాలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడంపై గిరిజనులు మండిపడుతున్నారు. తహశీల్దారు సైదులు, సిఐ హథిరాం, ఎస్సైలు తాహెర్‌బాబాలు గ్రామానికి చేరుకొని ప్రజలను సముదాయంచి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరినా ప్రజలు ఓటు వేయడానికి ఇంటి నుండి బయటకు రాకపోవడం గమనార్హం.

# ఉమ్మడి జిల్లాలో పోలింగ్ ప్రశాంతం


బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు


పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


మాజీ ఎమ్మెల్సీబాలసాని లక్ష్మీనారాయణ


కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


మేయర్ పునుకొల్లు నీరజ


అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ


ఓటేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


ఓటేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి


మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు


మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు


మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


సత్తుపల్లి ఎమ్మెల్యే రాఘమయి


రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా




ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్


ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్


మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు






## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

**అశ్వాపురం,మే13,ప్రభాతవార్త.**



మండలంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడుగంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలవద్ద బారులు తీరారు. మండలంలోని 24గ్రామ పంచాయతీలలో 41పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో మండలంలో 82శాతం పోలింగ్ నమోదు కాగా ప్రస్తుతం 65.27శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 10433మంది పురుషులు 11110మంది స్త్రీలు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన మండల ఓటర్లకు ఎన్నికల నిర్వహణ అధికారులు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. మల్లెలమడుగు పోలింగ్ కేంద్రాన్ని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి రవీందర్‌రెడ్డి అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి సందర్శించారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు

**అశ్వాపురం,మే13,ప్రభాతవార్త.**



పార్లమెంటు ఎన్నికలలో శతాధిక వృద్ధురాలు తన ఓటుహక్కును వినియోగించుకొని యువతకు ఆదర్శంగా నిలిచింది. భారజల కర్మాగార ఉద్యోగి ఎన్‌వి మురళీకృష్ణ మాతృమూర్తి నిడదవోలు మీనమ్మ(101) సోమవారం గౌతమీనగర్‌లోని ఎఈసీఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్‌పై వచ్చి తన ఓటుహక్కు వినియోగించుకుంది. మండుటెండలో ఓటు వేయడం అంత అవసరమా అని ఆలోచించే నేటితరం యువత శతాధిక వృద్ధురాలిని ఆదర్శంగా తీసుకోవాలని మండలప్రజలు కోరుకుంటున్నారు.

## రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**అశ్వాపురం,మే13,ప్రభాతవార్త.**

భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రంలో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరిక్షణకు, ధృఢమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా పారదర్శకంగా జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని, అలాంటి ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.



# పినపాకలో 65.91శాతం పోలింగ్ నమోదు

**-పటిష్ట భద్రత నడుమ పోలింగ్**

**-ఓటు హక్కును 1,34,314 మంది వినియోగించుకున్నారు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13 :**



పినపాక నియోజకవర్గంలో సోమవారం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మారుమూల ఏజెన్సీలో పటిష్ట భద్రత నడువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 2,03,790 మంది ఓటర్లు గాను 1,34,314 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 66,038 మంది పురుషులు, 68,275 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 65.91 శాతం పోలింగ్ నమోదైంది. పినపాక నియోజకవర్గంలో ఓటింగ్ ఆద్యంతం అత్యంత ప్రశాంతమైన వాతావారణంలో కొనసాగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటింగ్ తుది సమయాన్ని సాయంత్రం 4 గంటల వరకుపోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభంకాగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులో తమ ఓటు హక్కు వినియోగించుకోగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కరకగూడెం మండలంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మణుగూరులో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 250 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘనటలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నిల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఆళ్లపల్లి మండలంలో 9,002 ఓటర్లు గాను 6,983 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.57 శాతం నమోదైంది. అశ్వాపురం మండలంలో 33,006 మంది ఓటర్లు గాను 21,543 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 65.27 పోలింగ్ శాతం నమోదైంది. బూర్గంపాడు మండలంలో 49,813 మంది ఓటర్లు గాను 30,809 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 61.85 పోలింగ్ శాతం నమోదైంది. గుండాల మండలంలో 13,172 మంది ఓటర్లు గాను 10,093 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 76.62 పోలింగ్ శాతం నమోదైంది. కరకగూడెం మండలంలో 12,747 మంది ఓటర్లు గాను 9,376 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 73.55 పోలింగ్ శాతం నమోదైంది. మణుగూరు మండలంలో 59,014 మంది ఓటర్లు గాను 36,036 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 61.06 పోలింగ్ శాతం నమోదైంది. పినపాక మండలంలో 27,036 మంది ఓటర్లు గాను 19,474 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 72.03 పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంపై పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి భద్రాచలం ఐటీడీఐ పీవో ప్రతీక్‌జైన్ ఎన్నికల సిబ్బందికి, పినపాక నియోజకవర్గ ప్రజలకు, పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు, పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అనంతరం కట్టుదిట్టమైన భద్రతల నడుమ ఈవీఎంలను మణుగూరులోని స్ట్రాంగ్ రూం వద్దకు తరలించారు.



## ఏజెన్సీలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13 :**



పినపాక ఏజెన్సీలో ఎన్నికల సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసిందని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు తహసీల్ధార్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ పోలింగ్ సరళి, ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 250 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ విధులు నిర్వహించిన పీవో, ఏపీవో, ఓపీవోలు, ఇతర సిబ్బంది బాధ్యతతో తమకు అప్పగించిన పనులు సమర్థవంతంగా నిర్వర్తించడంతో ప్రక్రియ సజావుగా జరిగిందని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకున్నారని అన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా పోలింగ్ విధుల్లో పాల్గొన్న అధికారులు వారి సిబ్బందిని తీసుకుని సకాలంలో వివిధ పోలింగ్ స్టేషన్లకు వెళ్లి సురక్షితంగా అన్ని ఏర్పాట్లు చేసుకుని సమయానుకూలంగా ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించ డానికి సహకరించిన, వివిధ పోలింగ్ స్టేషన్లలోని గ్రామాల ప్రజలు, పోలింగ్ ఏజెంట్లు, ప్రత్యేక రక్షణ కల్పించిన పోలీసులకు, సామాగ్రి తరలిచండం, తిరిగి తీసుకురావడానికి అహర్నిషలు పని చేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వలంటీర్లందరిని ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పినపాకలో 65.91 శాతం పోలింగ్ నమోదు

**-ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13 :**



మణుగూరు, ప్రభాతవార్త, మే 13 : పినపాక నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల ఓటరు ప్రక్రియ సెక్టార్ల వారీగా అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగిందని 65.91 శాతం పోలింగ్ నమోదైందని ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు జెడ్పీ కో ఎడ్యుకేషన్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామాగ్రిని స్వాధీనం చేసుకుని స్ట్రాంగ్ రూంకు తరలించి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోలింగ్ సామాగ్రి తీసుకువచ్చిన పోలింగ్ సిబ్బంది నుండి తీసుకోవడం జరిగిందని అన్నారు. ఉదయం 7 గంటల నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించి రెండు గంటలకు ఒక్కసారి పోలింగ్ పర్సంటేజీని జిల్లా పోలింగ్ అధికారికి పంపించడం జరిగిందన్నారు. మారుమూల మండలాలలైన గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం సెక్టార్లకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ప్రక్రియ ముగియగానే ప్రత్యేక పోలీసు, సీఆర్‌పీఎఫ్ బలగాల సెక్యూరిటీతో పోలింగ్ సామాగ్రి ముందుగా తెప్పించుకోవడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గంలో 14 పోలింగ్ స్టేషన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని చోట ప్రతి రెండు గంటలకు ఒక్క సారి సంబంధిత సెక్టార్ అధికారులు పోలింగ్ సరళిని తెలపడం జరిగిందన్నారు. ఎన్నికల్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ రాఘవరెడ్డి, కె.నాగరాజు, డేవిడ్‌రాజు, మణెమ్మ, రమణయ్య, శ్రీనివాస్, నర్సింహారావు, హరికృష్ణ, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్...

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త13:



పట్టణం మండలంలో సోమ వారం జరిగిన పోలింగ్ సరళి ప్రశాం తగ సాగింది. ఉదయం నుంచి మందకోడిగా సాగినప్పటికి మధ్యహన్నం వరకు వేగపుంజుకుంది. 50శాతం కూడ పోలింగ్ శాతం కూడ దాటదనుకున్న క్రమంలో 69 శాతం పరకు చేరుకోవడం గమనార్హం. ఇదిఇలా ఉండగ ఉదయాన్ని పోలింగ్ కేంద్రాలను సీఐ కరుణాకర్



పరిశీలించారు. ఇలాంటి అసౌకర్యం కలిగినా తక్షణమే సమాచారం ఇవ్వాలని సిబ్బందికి





తెలియ జేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోచికొండ దంపతులు ఓటి వేసి వస్తుండగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వారితో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చూపించారు. ఇకబిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మడత రమా, వైస్‌చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, మునాఫ్‌లు, బిజేపి నుంచి గోపి, మురళీ, ఎన్డీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతగముగిసింది.

# ఇల్లెందు నియోజకవర్గంలో 69.11శాతం ఓటింగ్

### -లచ్చగూడెం పంచాయతీ కొమ్ముగూడెంలో ఓటర్ల ఆందోళన-ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచి ఓటర్లు ఓటువేసేందుకు క్యూలైన్లలో ఉన్నారు. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో



ఓటర్లు చూపించిన ఉత్సాహం పార్లమెంట్ ఎన్నికల్లో చూపించలేదనే చెప్పొచ్చు. ఇల్లెందు నియోజకవర్గంలో అసెంబ్లీఎన్నికల్లో 85శాతంపైగా ఓటింగ్ జరగగా పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 69.11శాతం మాత్రమే ఓటింగ్ జరిగింది. ఉదయం 9గంటల వరకు 11.90శాతం ఓట్లు పోలవ్వగా 11గంటలకు 30శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. మధ్యాహ్నం 1గంట వరకు 47.58శాతం, 3గంటలకు 61.86శాతం ఓటింగ్ జరిగింది. 4గంటల వరకు 69.11శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. జేబీఎస్ పోలింగ్ కేంద్రంలో తేనెటీగల ప్రభావంతో ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఓ వృద్దుడిని తేనెటీగలు కుట్టుడంతో వెంటనే వైద్యశాలను తరలించారు. సుమారు



గంటసెపటి వరకు పోలింగ్ కేంద్రంలోకి తేనెటీగల ప్రభావంతో ఎవ్వరూ వెళ్లలేక పోయారు. దీంతో పలువురు ఓటర్లు వెనుదిరిగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక లచ్చగూడెం పంచాయతీ కొమ్ముగూడెంలో ఓటర్లు పోలింగ్ స్లిప్పులతో నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలన పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవించినా ఫలితం లేదని తాము ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు



ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లను సముదాయించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా అనంతరం తహసిల్దార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఇల్లెందు సిఐ కరుణాకర్‌లు ఓటర్లను నచ్చచెప్పి



ఓటు వేయించారు. అనంతరం ఎన్నికల తీరుపై కలెక్టర్ ప్రియాంక ఆల ఓటింగ్ జరుగుతున్న తీరుపై అధికారులను ఆరాతీశారు. సోమవారం వాతావరణం సైతం కాస్త సహకరించిందనే చెప్పొచ్చు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య రిసెప్షన్ కౌంటర్‌లకు అధికారులు, పోలింగ్ సిబ్బంది తరలించారు. ఏది ఏమైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ, సిఐ కరుణాకర్‌లు భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### రహదారి కావాలంటూ ఓట్ల బహిష్కరణ

### గుండాల మండలం ముత్తాపురంలో ఆందోళన



గుండాల, ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల వేళ గుండాల మండలం ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులు ఓటింగ్‌ను బహిష్కరిస్తూ ఆందోళన చేపట్టారు. తమ గ్రామానికి రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవించినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యల పురిష్కరించనప్పుడు తాము ఓట్లు ఎందుకు వేయాలంటూ నినాదాలు చేశారు. తమ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పోలింగ్ కేంద్రంలో కేవలం 21ఓట్లు మాత్రమే ఉన్నాయని మిగిలిన 68ఓట్లు 16కిలోమీటర్ల ప్రయాణం చేసి మండల కేంద్రంలో ఓట్లు వేయాల్సిన పరిస్థితి అన్నారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రంలోనే ఓట్లు వేసేవిధంగా ఓట్లు మార్చాలని డిమాండ్ చేశారు. విషయం తెలుకున్న సిఐ, తహసిల్దార్, ఎంపీడీవోలు ఆందోళన కారులవద్దకు వెళ్లి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

### గుండాలలో 77శాతం ఓటింగ్



గుండాల, ప్రభాతవార్త:

గుండాలలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం వాతావరణం సైతం అనుకూలించి కాస్త చల్లబడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మండలంలో 77శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. మొత్తం 14 పోలింగ్ కేంద్రాలలో 17బూతుల్లో ఓటింగ్ జరగగా 13172 మంది ఓటర్లు ఉండగా 10205 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు పటిష్టంగా బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. 144సెక్షన్ విధించడంతో ప్రజలు సైతం పోలీసులకు సహకరించడంతో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం సమయానికే 60శాతం ఓట్లు పోలవ్వడం గమనార్హం.

# ఓటు హక్కు వినియోగించుకున్న కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు

కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త:

నగరంలో ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు సతీమణి మంద సుశీల సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించనటువంటి ఓటు హక్కును తన కుటుంబ సభ్యులతో వినియోగించుకున్నానని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పాలకులను ఎన్నుకునే విషయంలో ఓటర్లు



నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పాలకులను హక్కులు అడిగే నైతిక విలువలు కోల్పోతారని ఓటర్లు గ్రహించాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

## తోటబిక్షం ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే13,ప్రభాతవార్త

సిపిఎం పార్టీ దివంగత నాయకులు తోట బిక్షం ఆశయాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ వద్ద స్థూపాన్ని ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్మికులు, కష్టజీవుల కోసం పోరాడిన మహనీయుడు తోట బిక్షం అని కొనియాడారు. అసంఘటిత కార్మికుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం పోరాడారన్నారు. పేదప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి యువతరం ఆయన్ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాంనాయక్, రావుల రాజు, యాకయ్య, నాగన్న, శ్రీనివాస్, యాకన్న, యమగాని వెంకన్న పాల్గొన్నారు.

# దమ్మపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### -ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జారె-పోలింగ్ సరళి పరిశీలించిన రామసహాయం





దమ్మపేట, మే 13 ప్రభాతవార్త





సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ దమ్మపేట మండలంలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌కు ఉదయం 7గంటల నుండే ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బూత్‌ల వద్దకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వృద్ధులకు, గర్భవతులను, వికలాంగులను బూత్‌వద్దకు తీసుకువచ్చేందుకు గాను ప్రత్యేక వాహనాలు, వీల్‌చైర్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ మాత్రం సాయంత్రం వరకూ సజావుగా, ప్రశాంతంగా సాగింది. ఇదిలా ఉండగా దమ్మపేట మండల వ్యాప్తంగా దాదాపు 71శాతం ఓటింగ్ నమోదు కాబడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి దమ్మపేట మండలంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను సందర్శించి పరిశీలించారు.

# అశ్వారావుపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

## నియోజకవర్గ వ్యాప్తంగా 80.36శాతం నమోదు

అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త



ఖమ్మం పార్లమెంట్ స్థానానికి గాను అశ్వారావుపేటలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అదే విధంగా అధికారులు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అదే విధంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టారు. అదే విధంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్‌ల సమక్షంలో ఉదయం 7గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించారు. ఉదయం నుండే అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లు పెద్ద ఎత్తున తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటలకు ఓటు వేసేందుకు లోపలకు అనుమతించలేదు. అధికారుల నివేదికల ప్రకారం నియోజకవర్గ వ్యాప్తంగా 127918 మంది ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపిన సమాచారం. ఇందులో పురుషులు 62775, స్త్రీలు 65142 ఇతరులు ఒకరు ఉన్నట్లు తెలిపారు. దీంతో నియోజకవర్గంలో 80.36శాతం పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.








**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# పోలింగ్ బూత్‌ల్లో నిబంధనలు గాలికి

## మండల వ్యాప్తంగా 87.27శాతం

రఘునాథపాలెం, మే13, ప్రభాతవార్త:

సాధారణ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున









కేంద్ర రాష్ట్ర పోలీస్ బలగాల్లో వినియోగించారు. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా 40175 మంది స్త్రీ, పురుష ఓటర్లు కలరు. వారిలో 35060 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7.00గంటల నుంచి రాత్రి వరకు జరిగిన పోలింగ్‌లో 87.27శాతం నమోదైంది. రఘునాథపాలెం మండలంలో 25 గ్రామ పంచాయితి గిరిజన తండాల్లో గిరిజనులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మారుమూల శివారు తండాల్లో కోయకాలనీలు దళిత వాడల నుంచి తొలిసారి యువతి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాన్ని వివిధ రూట్లుగా విభజించి రూట్ అధికారులు స్ట్రైకింగ్ ఫోర్స్, రిజర్వుడ్ పోలీసులతో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియ గంటగంటకు నమోదు చేసి జిల్లా ఎన్నికల అధికారికి చేరవేశారు. పోలింగ్ కేంద్రాల్లో మార్కింగ్ వేసినప్పటికి నిబంధనలు అతిక్రమించి వరుస క్రమంలో ఉన్న ఓటర్లను ఆకర్షించే విధంగా నిబంధనలు తుంగలో తొక్కి వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఏజెంట్లు పలుమార్లు వారికి గుర్తులు చూపెట్టె క్రమంలో పోలీసులు చెదరగొట్టారు.గత ఆసెంబ్లీ ఎన్నికల కన్నా భిన్నంగా ఈ సారి జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో మహిళలు అత్యధిక శాతం ఓట్లు వేయడం విశేషం. ముందస్తుగా మద్యం నిషేదించినప్పటికి అక్కడక్కడ మందు బాబులు వీరంగం సృష్టించి నానా హంగామా చేశారు. చిమ్మపూడిలో మద్యాహ్నం పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రం బయట యువకులు మద్యం మత్తులో ఉండి ఘర్షణకు పాల్పడుతున్న తరుణంలో పోలీసులు వారికి సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు. సువిశాలమైన పెద్ద మండలం కావడంతో 37 గ్రామ పంచాయితీల్లో, 25 పంచాయితిల్లో సింహబాగం తండాలు ఉండటంతో వృద్దులు, వికలాంగులు సైతం పోలింగ్





కేంద్రానికి రావడానికి నానా తంటాలు పడ్డారు. వారికి ముందుగా ప్రకటించిన విధంగా వీల్‌చైర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అవి మచ్చిపోయిన కూడా కనిపించలేదు. చాలా పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు సైతం లేకపోవడం విశేషం. మరి కొన్ని పోలింగ్ కేంద్రాల్లో లోపల ఉన్న ఏజెంట్లు బయటకు లోపలకు రాకపోకలు సాగిస్తున్న క్రమంలో రిలివర్ ఏజెంట్లు లేకపోవడంతో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు తమకు ఏజెంట్లను, బయట ప్రచారాలు చేసే కార్యకర్తలకు తాయిలాలు అందలేదని నొచ్చుకున్నారు. మరో నాలుగు గ్రామాల్లో ఓ ప్రధానపార్టీ నుండి వచ్చిన డబ్బులు కొంత మంది మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని మధ్య దళారులు నొక్కేసారని అక్కడక్కడ నీలదీసిన సందర్బాలు సైతం చోటు చేసుకున్నాయి. పోలింగ్ కేంద్రాలకు రాలేనటువంటి వృద్దులు సైతం భుజాన మీద మోసుకెళ్లి ఓటింగ్‌లో పాల్గొనే విధంగా సహాయకులు సహకరించారు.శతాదిక వృద్దులు తమ చేతి కర్రతో సైతం నడుచుకుంటూ వెళ్లి ఓటు హక్కులో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోల్స్ స్లిప్పులు రాని ఓటర్లు సైతం అక్కడ తికమక పడ్డారు. మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అధికార యంత్రాంగం పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి పర్యవేక్షణలో మలిఘట్టం ముగిసింది. పోలింగ్ కేంద్రాల నుండి వారికి కేటాయించిన బస్సులు వివిధ వాహనాల్లో ఈవిఎం బాక్సులను కట్టు భద్రత బందోబస్తు మద్య తరలించారు.

## ప్రశాంత వాతావరణంలో ముగిసిన పార్లమెంటు ఎన్నికలు




**కొణిజర్ల, మే13,ప్రభాతవార్త:** కొణిజర్ల మండలంలో పార్లమెంటు ఎన్నికలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పలు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ప్రముఖ నేతలు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. మండల కేంద్రమైన కొణిజర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజరుగుతున్న ఎన్నికల



పోలింగ్ కేంద్రాల వద్దకు ఖమ్మం కాంగ్రేస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, మండల కాంగ్రేస్ నాయకులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు కూడా కొణిజర్ల మండల కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అదేవిధంగా బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు సతీమణి తాండ్ర వినీలరావు కొణిజర్ల ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ శాతం అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల ప్రముఖ నాయకులు, మండలంలోని ఎన్నికలు ప్రక్రియను పరిశీలించి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ కొణిజర్ల మండల పరిధిలో ఒక్క అంజనాపురం గ్రామంలో ఉదయం ఈవిఎం మొరాయించడంతో ఏడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఎన్నికల ప్రక్రియ ఒక గంట ఆలస్యంగా 8గంటల వరకు ప్రారంభమైందని ఎన్నికల అధికారులు తెలుపగా మిగిలిన గ్రామాల్లో యధావిధిగా ఏ విధమైనటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు వారు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టడంతో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికలు ఉదయం 7గంటల నుండే ఆయా ఎన్నికల కేంద్రాల్లో ప్రజల ఉత్సాహంగా పాల్గొనగా సాయంత్రం 5గంటల సమయానికి కొణిజర్ల మండలంలో ఎన్నికల పోలింగ్ 80.05% నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు. మండల ప్రజలు నియోజకవర్గంలోనే అధిక శాతం తమ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కాంగ్రెసును ఆదరించిన ప్రజలు: సురేష్

**కారేపల్లి, మే 13, ప్రభాతవార్త :** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో మండల ప్రజలు కాంగ్రెస్ను ఆదరించారని పిఎస్ఆర్ యూత్ మండల నాయకులు ముత్యాల సురేష్ అన్నారు సోమవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజులప ఆలనను చూసి ప్రజలందరూ కాంగ్రెస్కు ఓటేసేందుకు తహతహలాడారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీలలో ఇప్పటికే ఐదు హామీలు పూర్తి చేయడంతో రాష్ట్రంలో ప్రజాదరణ పెరిగిందన్నాడు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వైపు ప్రజలు చూశారని ఆదేశం లోనే తెలంగాణ, కర్ణాటక ఎన్నికల ఫలితాలు వచ్చాయన్నారు.ఖమ్మం పార్లమెంట్లో సైతం రఘురామిరెడ్డిభారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

## ప్రజాదరణతో నియోజకవర్గంలో కాంగ్రెసుకు భారీ మెజారిటీ



**కారేపలి, మే 13, ప్రభాతవార్త :** నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాధరణతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనున్నట్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాల దుర్గాప్రసాద్ వైరా శాసనసభ్యులు మాలో రామదాసు నామక్ అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో ఓటింగ్ సరళి పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలవేరకు అన్ని పథకాలను అమలు చేస్తుందని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల వారీగా కార్యకర్తలు నేతలు చేసిన కృషి ఫలితంగా ఈనాడు వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ రానున్నదని తెలిపారు సింగరేణి మండల ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల బానోతు రామ్మూర్తి నాయక్ దుగ్గిని శ్రీనివాసరావు అడ్డగోడు ఐలయ్య సురేంద్ర మనియార్ వీర ప్రతాప్ టోనీ కడియాల సుధాకర్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్ అగ్రస్థానం



**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి గాను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు సోమవారం ప్రకటించిన 10వతరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధిక మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. 10వతరగతి పరీక్షా ఫలితాలు సిబిఎస్ఈ బోర్డ్ వారు సోమవారం ప్రకటించగా తమ పాఠశాలలో 10వతరగతి చదువుతున్న పి.అన్విదారెడ్డి 493/500 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు.బి.పార్ధవి 488, కె.ధాత్రిజ 487, కె.పణ్విక్ చౌదరి 486, వై.అశ్రితా సత్య 485, పి.సాయి అక్షిత 485, ఎమ్.అనన్య 483, కె.హర్షిత్ 481, బి.లక్షిత 481 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారన్నారు. తమ పాఠశాల నుండి 10వతరగతి సిబిఎస్ఈ పరీక్షకు 267 మంది హాజరవగా అందరూ ఉత్తీర్ణులై 100శాతం ఫలితం సాధించారన్నారు. 450 మార్కులుపైగా సాధించిన వారు 58మంది కాగా 400 మార్కులుపైగా సాధించిన వారు 138 మంది అని తెలిపారు. 13మంది విద్యార్థినీ, విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఏ1లు సాధించడం అభినందనీ యమన్నారు.సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 72మంది ఏ1లు, తెలుగులో 39 మంది ఏ1లు, హిందిలో 6గురు ఏ1లు, గణితంలో 70మంది ఏ1లు, సైన్స్‌లో 63మంది ఏ1లు, సోషల్‌లో 39మంది ఏ1లు సాధించి విజయ పతాకం ఎగురవేశారన్నారు. గణితంలో 100కి 100మార్కులు 18 మంది సాధించడం విశేషమన్నారు. సోమవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సింగరేణి మండలంలో 75 శాతం పైగా పోలింగ్



**కారేపలి, మే 13, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సింగరేణి మండలం లో 75 శాతం పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు సోమవారం మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల్లో 63 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన దగ్గర్నుంచి ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు మందకొడిగా సాగుతూ 15 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా క్రమేపీ పోలింగ్ శాతం పెరుగుతూ 11 గంటలకు 35 శాతం పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం ఒంటి గంటకు 53.85 శాతం సాయంత్రం ఐదు గంటలకు 75 పైగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది ఆదివారం సాయం రాత్రి సమయంలో భారీ వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బురదమయమై ప్రజలకు కొంత ఇబ్బందులు కలిగాయి. కాగా ఉదయం వేళ వాతావరణం చల్లగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సుమారు 40 శాతం పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బావిలో ఈతకు వెళ్లి యువకుడు మృతి

**కారేపల్లి, మే 13,, ప్రభాతవార్త :**



ఈత సరదా ఓ యువకుడి ప్రాణాలు కోల్పోయింది నూతనంగా ఓటు హక్కు వచ్చి వినియోగించుకున్న స్వల్ప వ్యవధిలో సరదాగా ఈతకు వెల్లిన సంతోష్ చనిపోయిన సంఘటన గిరిజన కుటుంబాల్లో విషాదాన్ని నెలకొల్పింది వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన తాటి సంతోష్ (22) సోమవారం మధ్యాహ్న సమయంలో మాదారం గ్రామ సమీపంలో గల ముక్తి వారి కుంట వద్ద గల బావికి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు భావి పైభాగము నుండి నీళ్లల్లోకి దూకినప్పుడు భావి దరి అంచు తగిలి ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు ఆ సమయంలో స్నేహితుడు సంతోష్ ఎంతుకు బయటకు రాకపోయేసరికి తోటీ మిత్రుడు ఆందోళన చెందడం తాటి కృష్ణ దంపతులు ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాల నెలకోన్నాయి మాదారం గ్రామం మాజీ సర్పంచ్ నరేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్ కీర్తి

**కారేపల్లి, మే 13,, ప్రభాతవార్త :**



పార్లమెంట్ ఎన్నికల్లో ట్రాన్స్ జెండర్ గా తన మొదటి ఓటు హక్కును వినియోగించుకున్నారు వేమూరి కీర్తి. సింగరేణి మండలం కారేపల్లి భరత్ నగర్ కాలనీకి చెందిన వేమూరి కీర్తి మండలంలో మొదటి ట్రాన్స్ జెండర్ గా సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఓటు వేయని వ్యక్తుకు ప్రశ్నించే అర్హత లేదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోని, ప్రజా సంక్షేమ పాలనను ఆస్వాదించాలని అన్నారు.

# కల్లూరు మండలంలో 80 శాతం పోలింగ్ నమోదు

## - ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

కల్లూరు, మే 13, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం కల్లూరులో జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు







ఊపిరిపీల్చుకున్నారు. కల్లూరు మండలంలో 80 శాతం పోలింగ్ నమోదైంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని చంద్రుపట్ల, చిన్న కోరుకొండి గ్రామాలలో ఈవిఎంలు సుమారుగా అరగంట పాటు మొరాయించినట్లు అధికారులు తెలిపారు. పోచవరంలో ఇరు వర్గాల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. పోలింగ్ శాతంలో చెన్నూరు, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, కల్లూరు, పేరువంచ, బత్తులపల్లి, ముచ్చవరం గ్రామాలలో 80 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఎన్నికల వలే ఈ ఎన్నికలలో పోలింగ్



శాతం పూర్తి చేశారు. ఓటర్లు ఉదయం గం. 6.00ల నుంచే పోలింగ్ కేంద్రాలలో బారులు తీరారు. నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఓటర్లను ఇతర ప్రాంతాల నుంచి వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. హైదరాబాద్, ఇతర నగరాల నుంచి బస్సులు, ప్రత్యేక వాహనాలలో సొంత గ్రామాలకు తరలించి ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు. గ్రామాలలో ఓట్ల జాతర వలే గొప్పంగా సాగింది. ప్రధాన పార్టీల వారు ఓటర్లకు ప్రలోభాల పర్వం గొప్పగా, రహస్యంగా జరిగినట్లు ఓటర్లు చర్చించుకుంటున్నారు. పోలింగ్ సర్వే 79 శాతంకు పైగా నమోదైనట్లు ఆర్డీఓ రాజేంద్ర తెలిపారు.

# నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

## సత్తుపల్లిలో 80.34 శాతం పోలింగ్ నమోదు

సత్తుపల్లి, మే 13, ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. పోలింగ్ ఉదయం 7. గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 80.34 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం ఓటర్లు 2 ల క్షల 43వేల 943 మంది ఓటర్లకు గాను, 1 లక్షా



95వేల 979 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవ ర్గంలో ఐదు మండలాల్లోని సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి తల్లాడ, వేంసూరులలో ఓటర్ల కోసం 294 పోలింగ్ కంద్రాలను ఏర్పాటు చేసిఅన్ని బూత్‌లకు లైవ్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి కేంద్రాల్లో అను నిత్యం జరుగుతున్నటువంటి ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ అనుక్షణం పర్యవక్షిస్తూ కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం





చేస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేవిధంగా కృషి చేశారు. నియోజకవర్గంలో ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘనలు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు పర్యవేక్షణలో సిఐ టి. కిరణ్, వెంకటేశంల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్రానికి చెందిన 600 మంది పోలీస్ బలగాలతో గట్టి భద్రత ఏర్పాట్లు చేయడం వల్ల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం నుండి ప్రారంభమైనటువంటి పోలింగ్ మందకోడిగా సాగుతూ క్రమేపి పెరుగుతూ వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 9 గంటలకు 15 శాతం పోలింగ్ నమోదు కాగా, 11 గంటలకు 35 శాతం నమోదవుతూ క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ మధ్యాహ్నం 1.గంటకు 53.85శాతం పోలింగ్ నమోదు కాగా, సాయంత్రం 3. గంటలకు 67.44 శాతం, 5 గంటలకు 74.42 శాతం నమోదు కాగా, 6.గంటలకు 78 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు పురుషులకన్నా ఎక్కువ మహిళలు వచ్చి క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ఓటర్లకు మరియు సిబ్బందికి ఓఆర్ఎస్‌ప్యాకెట్లు, అవసరమైన ఫస్ట్‌ఎయిడ్‌కిట్లతో గంగారం ప్రాథమిక వైద్యాధికారి డా. అవినాష్ ఆధ్వర్యంలో తన సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

### సత్తుపల్లిలో ఓట్లు వేసిన మంత్రి, ఎమ్మెల్యేలు:-

పార్లమెంట్ ఎన్నికలు దృష్ట్యా సోమవారం జరిగిన పోలింగ్‌లో నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం స్వగ్రామంలో రాష్ట్రరెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు ఆయన సతీమణి మరియు కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సత్తుపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన సతీమణి మరియు కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం ఈవిఎంలు మరియు బ్యాలెట్ బాక్స్‌లను సీజ్ చేసి కట్టుదిట్టమైన పోలీస్ భద్రత మధ్య ప్రత్యేక వాహనాలలో ఖమ్మం స్ట్రాంగ్ రూమ్‌లకు రాత్రి రాత్రే ఎన్నికల అధికారులు తరలించడం జరిగింది.

# పెనుబల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

పెనుబల్లి, మే 13, ప్రభాతవార్త

ఖమ్మం పార్లమెంట్‌కు జరిగిన సార్వత్రిక ఎన్నిక సోమవారం పెనుబల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం గం. 7.00ల నుండి సాయంత్రం గం. 6.00ల వరకు ఓటర్లు పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలోని 33 గ్రామపంచాయితీలలో 53 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం గం. 6.00 వరకు ఓటర్లు పెద్ద ఎత్తున



పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# గంగారం అత్యధికంగా నమోదైన 81.1 శాతం పోలింగ్ నమోదు

## గ్రామంలో ఐదు బూత్‌లలో 2840 ఓట్లు నమోదు





సత్తుపల్లి, మే 13, ప్రభాతవార్త:

ఖమ్మంపార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం జరిగిన దృష్ట్యా సత్తుపల్లి మండలంలో ఉన్న 40 పోలింగ్ కేంద్రాలకన్నా గంగారంలో ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ కేంద్రాలలో అత్యధికంగా ఓటర్లు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గంగారం దాసరి వీరారెడ్డి హైస్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి పోలింగ్ బూత్‌లలో ఇతర గ్రామాల్లో జరిగిన పోలింగ్ శాతానికి, ఈ గ్రామంలో జరిగిన పోలింగ్ అత్యధికంగా ఓటర్లు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి గ్రామంలోని మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి తన వ్యూహ, ప్రతి వ్యూహాలతో ఇంతటి పోలింగ్ శాతం నమోదుకు తీవ్రంగా కృషి చేశారు. పై హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఐదు బూత్‌లలో 3,501 ఓటుకు గాను, 2840 ఓట్లు పోలై 81.1 శాతం నమోదైంది. బూత్‌ల వారిగా 229 బూత్‌లో 932 ఓట్లకు గాను 772 ఓట్లు పోలయ్యాయి. 230 బూత్‌లో 611 ఓట్లకు గాను 458 ఓట్లు పోలయ్యాయి. 231వ బూత్‌లో 1061 ఓట్లకు గాను 880 ఓట్లు పోలయ్యాయి. 232వ బూత్‌లో 518 ఓటర్లకు గాను 425 ఓట్లు పోలయ్యాయి. 234 బూత్‌లో 379 ఓట్లకు గాను, 305 ఓట్లు పోలయ్యాయి. పైన తెలిపిన బూత్‌లలో ఒక్కొక్క బూత్‌లో 70 శాతం పైగా అత్యధికంగా ఓటర్లు హాజరై ఓట్లు వేయడం జరిగింది. మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో నమోదు కానటువంటి పోలింగ్ శాతం ఈ గంగారం గ్రామంలోనే అత్యధికంగా పురుష, మహిళా ఓటర్లు హాజరై తమ ఓటు హక్కు వినియోగించుకోవడంలో మండల కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి చేసిన కృషి ఫలితంగానే ఈ పోలింగ్ శాతం ఇంత పెద్ద ఎత్తున నమోదైందని పలువురు ప్రశంసిస్తున్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లు మరియు మంచినీళ్ల మధుమోహన్‌రెడ్డి సరఫరా చేశారు. ఓటర్లు పెద్ద ఎత్తున హాజరై ఓట్లు వేసినందుకు వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాతృమూర్తిని సన్మానించిన కుమార్తె

తల్లాడ, మే 13, ప్రభాతవార్త



మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారి తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలించు కోకుండా కుటుంబ సభ్యులతో కలుకుతూ వృద్ధా ప్యంలో ఉన్న తల్లిదం డ్రులను కిరాయి మనుషులను పెట్టి పోషిస్తున్న ప్రస్తుత తరుణంలో 90 ఏళ్ళ ఓ మాతృమూర్తిని కుమార్తె మాతృదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సన్మానించిన ఘటన తల్లాడలో జరిగింది. మండల కేంద్రమైన తల్లాడలో నంబూరి కమలమ్మ అనే 90 సంవత్సరాల వృద్ధురాలిని తన కూతురు గుర్రం కృష్ణకుమారి మాతృదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆధునిక ప్రపంచంలో మానవీయ విలువలు తగ్గిపోతున్న నేపథ్యంలో తల్లిని సన్మానించడంతో తల్లిదండ్రుల గౌరవం మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కుమార్తెతో పాటు మనుమళ్ళు, మనుమరాళ్ళు తదితరులు ఆమెను సన్మానించి, ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో నంబూరి, గుర్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో పోలింగ్ ప్రశాంతం

**-మండలంలో 78శాతం పోలింగ్**

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ స్థానంకు సోమవారం నేలకొండపల్లి మండంలో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ వేగంగా సాగింది. ఉదయం ఆకాశం మేఘావృతం కావడంతో చల్లని వాతావరణ నెలకొనడంతో ఓటర్‌లు ఓటు వేసేందుకు భారీ గానే పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చారు. ఉదయం 7గంటల



నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పోలింగ్ బాగానే జరిగింది. ఆతర్వాత సాయంత్రం 3-30 నిమిషాల వరకు పోలింగ్ మందకోడిగానే సాగింది. కొన్ని గ్రామాలలో మధ్యాహ్నం వేళ పోలింగ్ బూత్‌లో ఓటర్‌లు లేక వెలవెలపోయింది. ఆతర్వాత, పోలింగ్ బూత్‌లకు ఓటర్‌లు వస్తుండటంతో మరలా పోలింగ్ వేగం పుంజుకుంది. సాయంత్రం 6గంటల కల్లా మండలంలో దాదాపు 78శాతం పోలింగ్ జరిగినట్లు అధికారుల అంచనా. మండలంలో మొత్తం 48,478 మంది ఓటర్‌లు ఉండగా అందులో పురుషులు 23,329 మంది, మహిళలు 25,148 మంది, ఇతరులు ఒకరు



ఉన్నారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓట్ల పోలింగ్ 10 గంటల కల్లా 18శాతం పోలింగ్ జరిగింది. ఆతర్వాత కొంత సేపు మందకోడిగా సాగినా ఆతర్వాత పోలింగ్ వేగం పుంజుకుంది. మధ్యాహ్నం 4గంటల కల్లా దాదాపు 68శాతం



పోలింగ్ జరిగింది. ఆతర్వాత పోలింగ్ ముగిసే సమయానికి మండలంలో దాదాపు 78శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. మండలంలో మొత్తం 59 పోలింగ్ కేంద్రాలకు గాను అవసరమైన 312 మందిని ఎన్నికల సిబ్బందిగా నియమించారు. సమస్యాత్మక గ్రామాలైన గువ్వలగూడెం, ముజ్జుగూడెం గ్రామాలలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేసారు. ఓటింగ్ సందర్భంగా కొన్ని గ్రామాలలో రాజకీయ పార్టీల కార్యకర్తల మద్య స్వల్ప వివాదాలు మినహా మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. ఎన్నికల పోలింగ్ సరళిని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి,







మంగాపురంతండా, బోదులబండ, మండ్రాజు పల్లి, చెన్నారం, రాజేశ్వరపురం తదితర గ్రామాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రేస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి వేర్వేరుగా పర్యటించి పరిశీలించారు. అలాగే, నేలకొండపల్లి, బైరవునిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్ధి నామా నాగేశ్వరరావు సోదరుడు నామా కృష్ణయ్య పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక, మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ సరళి తీరును నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పర్యటించి పరిశీలించారు. అలాగే, రాజేశ్వర పురం, నేలకొండపల్లి గ్రామాలలో పోలింగ్ బూత్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి సందర్శించి పరిశీలించారు. సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్‌లను మాత్రమే అధికారులు ఓటింగ్‌కు అనుమతించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంచనీయ సంఘట నలు జరుగకుండా పోలీసులు గట్టి బంధోబస్తు చర్యలు చేపట్టారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యం

*కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:*

దాదాపు నెల రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్, ఖమ్మం ఎంపీ అభ్యర్థులు పోరిక బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లకు మద్దతుగా ప్రచారం చేసి, కృషిచేసి ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుం టున్నామని డిసిసిబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. సోమవారం జరిగిన పోలింగ్ నేపథ్యంలో కామేపల్లి మండలంలో కుటుంబంతో సహా తన స్వగ్రామంలో మల్లి బాబు యాదవ్ ఓటు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, ఇన్నాళ్ల తాము చేసిన కృషికి జూన్ 4న ఫలితం రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్విఫ్ చేయబోతున్నారని, భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి ఓటర్లు తమకు

తాముగా స్వచ్ఛందంగా చైతన్యమై ఓట్లు వేశారని ,పోలింగ్ శాతం పెరిగిందని



తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మేనిఫెస్టిలో ప్రకటించిన విధంగా ప్రతి పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ హయాంలో మేనిఫెస్టిలో ప్రకటించిన విధంగా ప్రతి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి భారీ ఎత్తున ఓట్లు వేశారని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు, జాటోత్ రామ, పరిమిశెట్టి సాంబయ్య, మంగ్య, దాసరి గురేషు, చెన్నబోయిన రామారావు, ఉబ్బని రాములు, నాతి బ్రహ్మం ,వాంకుడోత్ బాలజీ, గుగులోతు



రవి, కురుసం రవి, గుగులోతు మంగ, సత్తి, చిట్టిబాబు, చల్ల మల్లయ్య, గుగులోతు కృష్ణ, గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ సర్పంచ్ లూసీ**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జాయ్ లూసి తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకోవడం జరిగింది. అనంతరం గ్రామంలోని ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, గ్రామ అధ్యక్షులు తూము బాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి పువ్వాడ

*రఘునాథపాలెం, మే 13, ప్రభాతవార్త:*

ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో సోమవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం నేరుగా గ్రామాల బాట పట్టారు. తొలుత రఘునాథపాలెం మండల కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం జంట గ్రామలైన కోయచలక, రెగులచలక గ్రామాల్లో పర్యటించి పోలింగ్ శాతం వివరాలు నమోదు ప్రక్రియ వాటిపై నాయకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి చిమ్మ పూడి, పాపటపల్లి పోలింగ్ కేంద్రాలను సైతం సందర్శించి అక్కడ ఉన్న నాయకులు కార్యకర్తలు



ఓటర్లను తలుచుకొని ఈ ఎన్నికల్లో అత్యదిక శాతం ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునే విధంగా చైతన్యపర్చాలని సూచించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

## ఎన్నికల బందోబస్తు విజయవంతం

## ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ పూర్తి

## ఊపిరి పీల్చుకున్న పోలీసు యంత్రాంగం

## జిల్లా కమీషనర్ సునీల్‌దత్



*క్రైం ఖమ్మం, మే 13, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా లోక్‌సభ సాధారణ ఎన్నికలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంలో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో కమీషనర్ సంతృప్తి చేశారు. ఎన్నికల మార్గదర్శకాల కనుగుణంగా ఎక్కడ పొరపాట్లు జరగకుండా ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల విజయవంతంగా పోలింగ్ ముగిసింది. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసిన అనంతరం ఎవరు అక్కడ వేచి ఉండకుండా బయటకు పంపించేశారు. పోలింగ్ కేంద్రానికి దూరంలో ఓటింగ్ నమోదుకు వచ్చే వారి వాహనాలు సైతం క్షుణ్ణంగా పరిశీలించి



అట్టి వాహనాల పార్కింగ్ చేసుకునే విధంగా అవకాశం కల్పించారు. పోలింగ్ స్టేషన్‌లకు వచ్చే పోయే వారికి ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కమీషనర్ తెలిపారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై అధికారులతో మాట్లాడిన కమీషనర్ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేశామని వివరించారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్



పురస్కరించుకొని క్రిటికల్ పోలింగ్ స్టేసన్‌లో సైతం సందర్శించిన కమీషనర్ సిబ్బందికి ఎప్పటికప్పుడు పలు సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపించారు. జిల్లాలోని ఏన్కూరు ఎం.వి.పాలెం, పిండిప్రోలు తెల్దారుపల్లి, ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రమణగుట్ట, ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల వైరా తదితర పోలీస్ స్టేసన్‌లో కమీషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సున్నిత, అతి సున్నిత సమస్యాత్మక ప్రాంతాలు దృష్టిలో పెట్టుకొని ఎక్కడ అల్లర్లు ఘర్షణలు చిన్నపాటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా బందోబస్తు వినియోగంలో సమర్దవంతంగా పనిచేశారని అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

**కలెక్టర్ ప్రియాంక ఆల**
**- పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆల**
**- జిల్లాలో 67.93శాతం పోలింగ్ నమోదు**



**కొత్తగూడెం కలెక్టరేట్, మే13 - ప్రభాతవార్త:**
జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. సోమవారం జిల్లాలోని ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు సెగ్మెంట్‌లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో 67.93శాతం పోలింగ్ నమోదుకాగా, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పినపాక 65.91శాతం, భద్రాచలం 64.72, ఇల్లెందు 69.11, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం 62.31శాతం, అశ్వరావుపేట 76.67శాతంగా నమోదయిందని ప్రకటించారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ 4గంటల వరకు కొనసాగిందన్నారు. కలెక్టరేట్‌లో వెబ్‌కాస్టింగ్ విధానంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రాన్ని, సింగరేణి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని, పరిశీలన అనంతరమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు. పాల్వంచ మండలం సిల్ క్యాంపస్ పరిధిలోని నవభారత్ వద్ద ఉన్న 72వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోను దిగారు. ఈ సందర్భంగా ఓటుహక్కును వినియోగించు కోవాలని కోరారు. సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల తరలింపుకు చేసిన ఏరాఏట్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యాచందన, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# భద్రత నడుమ పోలింగ్

**-అడుగడుగునా నిఘా**
**-సమస్యాత్మక కేంద్రాలను సందర్శించిన ఓఎస్‌డీ, ఏఎస్పీ**
**-ఉంజుపల్లి, తిప్పాపురంలో ప్రశాంతంగా పోలింగ్**
**-చర్ల మండలంలో 74.18 శాతం నమోదు**
**-పోలీసు సేవలు భేష్**



**చర్ల, ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికలను మన్యం ప్రాంతంలో ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా పోలీసు భద్రత నడుమ ప్రశాంతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**-అడుగడుగునా నిఘా**

మన్యం ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాలైన ఉంజుపల్లి, తిప్పాపురం, పెదముడిసిలేరు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. ఎన్నికలకు వారం రోజులు ముందు నుంచే సరిహద్దు ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో నిత్యం ప్రధాన రహదారులను తనిఖీ చేస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పహారా కాసారు. సమస్యాత్మక ప్రాంతాలైన ఉంజుపల్లి, తిప్పా పురం పోలింగ్ కేంద్రాలను ఓఎస్డీ సాయిమ నోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**మండలంలో 74.18 శాతం ఓట్లు నమోదు**

చర్ల మండలంలో 74.18 శాతం నమోదు అయ్యాయి. మండలంలో 32,078 ఓటర్లకుగాను 23,798 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఉంజుపల్లి, తిప్పాపురంలో పోలింగ్ కేంద్రాలలో అత్యధికంగా ఓటింగ్ శాతం నమోదు అయ్యింది.

**పోలీసు సేవలు భేష్**

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు. ఎన్నికలకు 15 రోజుల ముందు నుంచే ముందస్తు ప్రణాళికలు రచించి ఆ దిశగా ముందుకు సాగారు. మండల కేంద్రంలో రెండు విడతలుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఓఎస్డీ సాయిమనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సీ.ఐ రాజువర్మ, ఎస్సైలు టీ.వీ.ఆర్ సూరి నర్సిరెడ్డి ఎన్నికల నిర్వహణకు విశేష కృషి చేసి సిబ్బందిని ముందుకు నడిపించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ సేవలు భేష్ అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన నామ

**కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన నాగేశ్వరరావు**
**గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి**



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సరళిని పరిశీలించారు. దాదాపు పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రధానమైన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించడంతో పాటు పలు పోలింగ్ కేంద్రాల్లో తన దృష్టికి వచ్చిన సమస్యలను కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఖమ్మం కవిత పిజి కాలేజిలో తన కుటుంబ సభ్యులతో కలిసి నామ నాగేశ్వరరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు తన పక్షాన ఉన్నారని తన గెలుపుఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను ప్రజలను కలుసుకున్నప్పుడు వారి నుంచి వచ్చిన సానుకూలమైన స్పందన, వారు చూపించే అభిమానం చూసినప్పుడు ఖచ్చితంగా ఈ సారి కూడా ప్రజలు తనను గెలిపిస్తారని నమ్మకం కలిగిందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఖమ్మం కవిత పిజి కాలేజి పోలింగ్ కేంద్రంతో పాటు శాంతినగర్, ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి పోలింగ్ కేంద్రంతో పాటు తనికెళ్ల, కొణిజర్ల, వైరా, సోమవరం,రెబ్బవరం, తాటిపూడి, తల్లాడ, అన్నారుగూడెం, బోనకల్ మండలం రావినూతల,ముష్టికుంట్ల, చింతకాని మండలం నాగులవంచ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ శాతాన్ని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంత ప్రజలను కలుసుకున్నప్పుడు వారంతా తనకు అండగా నిలిచారని అర్థమైందని అన్నారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాలు పనిచేసిన తీరు, రైతుబిడ్డగా తనను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు తనకు ఓటువేసి కేసీఆర్‌కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రెండుసార్లు గెలిచి పార్లమెంట్‌కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశానని, జిల్లా సమస్యలు,రాష్ట్ర ప్రయోజనాలపైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించానని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యలపైన గళమెత్తి తెలంగాణ గొంతుక వినిపించానని స్పష్టం చేశారు. తనకు ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్లందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తన గెలుపు కోసం చివరి వరకు అన్ని స్థాయిల్లో కష్టపడి సైనికుల పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవ మూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ప్రశాంతంగా పోలింగ్ పట్ల కలెక్టర్ హర్షం

**కొత్తగూడెం కలెక్టరేట్, మే13 - ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికలను జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ముగించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల హార్షాన్ని ప్రకటించారు. మార్చి16న ఎన్నికల షెడ్యూల్‌ను విడుదలను మొదలుకొని ఏప్రిల్ 18న నోటిఫికేషన్, మే13న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో అన్నివర్గాల నుంచి చక్కని సహాయ, సహకారాలు లభించాయన్నారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఎన్నికల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ క్రతువులో భాగస్వామ్యులైన అధికారులు, వివిధ రంగాల వారిని, జిల్లావాసులను కలెక్టర్ అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 13 - ప్రభాతవార్త:**



పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజు పరిశీలించారు. ఉదయం ఏడు గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఆయన దగ్గరుండి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొత్తగూడెం సెయింట్ మేరీస్ స్కూల్, సింగరేణి హైస్కూల్, లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు, రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పాల్వంచలోని ఘట్టాయిగూడెం, ఇందిరానగర్ కాలనీ, పాల్వంచ రూరల్ మండలంలోని గట్టాయిగూడెం, ఇందిరానగర్ కాలనీ, పాల్వంచ రూరల్ మండలంలోని అంజనాపురం, బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర, రెడ్డిపాలెం తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సిబ్బందిని అక్కడ ప్రస్తుత పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు.